www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## రాఘవేంద్ర నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్



**కొండాపూర్,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న :** రాఘవేంద్ర నగర్ కాలనీ, సీ-బ్లాక్ మెయిన్ రోడ్డులో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల మరమ్మత్తు పనులను ఈ రోజు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షించారు.గత కొంతకాలంగా డ్రైనేజీ లైన్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత దృష్టికి సమస్యను తీసుకెళ్లి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన హమీద్ పటేల్, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, కొండాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. మౌలిక వసతుల మెరుగుదల కోసం అవసరమైన ప్రతి అంశంపై నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్న హమీద్ పటేల్‌ను స్థానిక కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, వాటర్ వర్క్స్ మేనేజర్ అరుణ్, సిబ్బంది మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో హెచ్-సిటీ ప్రాజెక్టు పనులపై సీఎంసీ కమిషనర్ సమీక్ష

**భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం**

**పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మున్సిపల్ అధికారులు**





**హైదరాబాద్,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** కొండాపూర్ అంజయ్యనగర్‌లోని ప్రతిష్టాత్మక హెచ్-సిటీ ప్రాజెక్టు పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీతో కలిసి ఆయన ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి, ప్రస్తుత పురోగతిని సమీక్షించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన చీఫ్ సిటీ ప్లానర్ సిటీ ప్లానర్ డిప్యూటీ కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.భూసేకరణ వేగవంతం చేయండి: కమిషనర్ ఈ సందర్భంగా ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందనే అంశంపై కమిషనర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పట్టాలెక్కించేందుకుగానూ, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.

**తీరనున్న ట్రాఫిక్ కష్టాలు**

ఈ ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే కొండాపూర్ మెయిన్ రోడ్డుపై ప్రతిరోజూ వాహనదారులు ఎదుర్కొంటున్న తీవ్ర ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం లభించనుంది. ఐటీ కారిడార్ పరిధిలోని అత్యంత కీలకమైన ఈ మార్గంలో వాహనాల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

## మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ నాయకులు శ్రీరామ్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో**

**మారబోయిన రవి యాదవ్, విజయ్ రెడ్డి పిలుపు**

**సభ్యత్వ నమోదు, కమిటీల బలోపేతంపై విస్తృత చర్చ**






**శేరిలింగంపల్లి,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** ఈ నెల 23వ తేదీన మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ ఆధ్వర్యంలో జరగనున్న సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశాన్ని' విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ మహాసభ విజయవంతం కోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయిలో చర్చలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో, శ్రీరామ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ రెడ్డితో కలిసి ఉమ్మడి శేరిలింగంపల్లి డివిజన్ బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

**ముఖ్యమైన చర్చనీయాంశాలు,సభ్యత్వ నమోదు:**

నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయడం.బూత్ స్థాయి నుంచే కమిటీలను పటిష్టం చేసి, పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం.బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం.సభకు జనసమీకరణ: ఈ నెల 23న జరగబోయే కేటీఆర్ సమీక్షా సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కార్యకర్తలను సమీకరించడం.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. 23వ తేదీన జరిగే సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న :** పటాన్చేరు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్ గ్రామం సమీపంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రతిష్టా మహోత్సవానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పలువురు సీనియర్ నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హోమాలు.వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ యాగశాలలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా శివపంచాయతన మూర్తులను, నవగ్రహ విగ్రహాలను ఆలయంలో వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సమాజంలో సద్భావన: రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, సమాజంలో సద్భావనను, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇంతటి భవ్యమైన ఆలయ నిర్మాణానికి, ప్రతిష్టా మహోత్సవానికి ఎంతో కృషి చేసిన టెంపుల్ ఛైర్మన్ కొల్లూరు సత్తయ్యను, వారి బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రముఖులు, భక్తులు ఈ మహోత్సవంలో టెంపుల్ ఛైర్మన్ కొల్లూరు సత్తయ్య, మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, నాయకులు పెరుగు ఐలేష్ యాదవ్, సీపీ రెడ్డి, మాజీ ఆయాకట్టు ఛైర్మన్ నర్సింలు, కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ బుచ్చి రెడ్డి, కొల్లూరు శ్రీను, పద్మారావు, రవీంద్ర చారీ, రాగం దేవేందర్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, మెట్టు కళ్యాణ్ యాదవ్, అఫ్జల్, ఆలయ కమిటీ సభ్యులు మరియు తెల్లాపూర్ పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం

**సైబరాబాద్ సీపీ డా"ఎం.రమేశ్**

**సైబరాబాద్ సీపీ ఆధ్వర్యంలో సుదీర్ఘ నేర సమీక్ష సమావేశం**

**మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**







**శేరిలింగంపల్లి,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం మరియు ప్రజా భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా"ఎం. రమేశ్, ఐపీఎస్ స్పష్టం చేశారు.గురువారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషనరేట్ పరిధిలోని జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, క్రైమ్ విభాగాల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, కోర్టు వ్యవహారాలు, పీటీ కేసులు, ఈఓడబ్ల్యూ, యూఐ, కిడ్నాప్, సైబర్ క్రైమ్, పోక్సో, అత్యాచారం, హత్య కేసులతో పాటు ఇప్పటివరకు ఛేదించని గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సీపీ కూలంకషంగా సమీక్షించారు.సమావేశంలో సీపీ డా. ఎం. రమేశ్ జారీ చేసిన కీలక సత్వర దర్యాప్తు తీవ్రమైన నేరాల దర్యాప్తులో వేగం పెంచి, నిందితులను త్వరగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు అన్ని వనరులను వినియోగించాలి. మహిళలు, చిన్నారుల భద్రత: మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విచారణ జరపాలి. బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలి. జీరో ఎఫ్ఐఆర్ కేసులపై ప్రత్యేక నిఘా ఉంచాలి.క్షేత్రస్థాయి పోలీసింగ్: డయల్-100 కాల్స్‌కు తక్షణమే స్పందించడం, ఫుట్ పెట్రోలింగ్ పెంచడం, సీడీవోల విధుల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలి.శిక్షల శాతం పెంపు కేసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలి. కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించాలి.డిజిటల్ రికార్డులు: సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేషన్, ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు, సైబర్ మరియు ఆర్థిక నేరాల విచారణలో డిజిటల్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.డ్రగ్స్ నిర్మూలన ఽ ట్రాఫిక్ నియంత్రణ: డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి. ఐటీ కారిడార్, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి. పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి."ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలి. పెండింగ్ కేసుల పరిష్కారం, సైబర్ నేరాల అదుపుపై ప్రత్యేక దృష్టి సారించాలి." **- డా. ఎం. రమేశ్, ఐపీఎస్ (సైబరాబాద్ సీపీ)**

**హాజరైన ఉన్నతాధికారులు:**

ఈ సమీక్షా సమావేశంలో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్‌తో పాటు అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మరియు పలువురు ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**దొనకొండ,జూన్ 19.అక్షర టైమ్స్ :** మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 7: 00 గంటల నుంచి మధ్యాహ్నం 11: 00 గంటల వరకు దొనకొండ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు దొనకొండ మండల విద్యుత్ శాఖ అధికారి షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## "సర్" కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**




**మార్కాపురం,జూన్18. అక్షర టైమ్స్:-(బ్యూరో, షేక్.కరిముల్లా) :** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత హెచ్చరించారు. మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో గురువారం సర్ కార్యక్రమం పై బూత్ లెవెల్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల కనుసన్నల్లో పనిచేసిన వారిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రలోభ పెట్టే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్హులైన వారి ఓట్లను తీసివేయకుండా జాగ్రత్త పడాలన్నారు. మీకు ఇచ్చిన ఫారాలను వేరే వారికి అప్పగించడం వంటి కార్యక్రమాలు చేయకూడదన్నారు. సోమవారం నాటికి అప్లికేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందజేయాలన్నారు. వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తహసీల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యర్రవరం గ్రామంలో క్షయ వ్యాధి గుర్తింపు శిబిరం

**పాల్గొన్న కూటమి నాయకులు**



**ఏలేశ్వరం,జూన్18.అక్షర టైమ్స్ :** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో జె.అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్,బీపీతో బాధపడుతున్నవారితో పాటు రెండు వారాలకు పైగా దగ్గు, ఆయాసం, జ్వరం లక్షణాలు ఉన్నవారికి, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్‌టీఎస్ అనీల్ కుమార్ హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఛాతీ ఎక్స్‌రేలు తీయించి క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించే చర్యలు చేపట్టారు. పరీక్షల్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారిని మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేశారు.వైద్య అధికారులు మాట్లాడుతూ,క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం,రాత్రివేళ చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని,ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నివారణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమినాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒమ్మంగి శివారులో నాటు సారా పట్టివేత

**వ్యక్తి అరెస్ట్: ఎస్సై ఎస్ లక్ష్మికాంతం**




**ఏలేశ్వరం,జూన్18.అక్షర టైమ్స్ :** ప్రత్తిపాడు పోలీసుల తనిఖీలలో నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి,20 లీటర్ల నాటు సారాతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాల ప్రకారం ఒమ్మంగి గ్రామ శివారులో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై నాటు సారాను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు.ఈ సందర్భంగా పెదశంకర్లపూడికి చెందిన దాట్ల లోవరాజు (36)ను అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాతో పాటు రవాణాకు ఉపయోగించిన టీవీఎస్ జూపిటర్ 125 స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.

## ప్రేమనగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేషన్ ఛైర్మన్ రఘునాథ్ యాదవ్ భరోసా**





**కొండాపూర్,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్, హఫీజ్పేట్ ప్రేమనగర్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు తెలంగాణ యాదవ ఽ కురుమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ రఘునాథ్ యాదవ్ నిన్న కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన కాలనీవాసులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సంబంధిత వాటర్ మరియు మున్సిపల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ నాయకుడు చాంద్ పాషా, మహిళా నాయకురాలు రూప రెడ్డి, డివిజన్ నాయకులు బాబా, పాషా, జలీల్, గోపాల్ నాయక్, సుభాష్, లక్ష్మణ్, మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

